కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
ఆదివారం 18, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఖమ్మంలో గర్జించిన డాక్టర్లు దద్దరిల్లిన ఖమ్మం నగరం

5




# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ఐక్యం అవుదాం

- **ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి నర్సిరెడ్డి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం(భక్తరామాదాసు కళాక్షేత్రం,ఆగస్ట్ 17):డ్రగ్స్,మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ కోసం అందరు ఐక్యం అవుదామని ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పిలుపునిచ్చారు.తల్లితండ్రులు పిల్లలను డ్రగ్స్ కి అలవాటు కాకుండా జాగ్రతలు తీసుకోవాలనీ ప్రొవిబిషన్ ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ వెల్లడించారు.డ్రగ్ డి ఎడిక్షన్ సెంటర్స్ విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతు సంఘం మిగతా 2లో..









# గిరిజన హక్కులను కాలరాసే కుట్ర!

- **ఎం ధర్మనాయక్. ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్, ఎన్. సి.సి సభ్యులు**

4



# నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాబోయే వధూవరులు భార్గవ్-చిద్వితలకు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య-మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్-చిద్వితల నిశ్చితార్థం మిగతా 2లో..

# డాక్టర్‌పై సామూహిక అత్యాచారాన్ని హత్యను ఖండించండి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం అతి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కామేపల్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో అత్యాచార బాధితురాలికి నివాళి అర్పించి ఒక నిమిషం మౌనం పాటించారు అత్యాచార ఘటనకు నిరసన వ్యక్తం చేసి ఆయన పాల్గొని మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం,వైఫల్యాల మూలంగానే అత్యాచార సంఘటనలు పునరావృతం



అవుతున్నాయని అన్నారు. మహిళలు విద్యార్థినీలు బస్సులో ప్రయాణ సందర్భంలో కూలీ అడ్డాలలో, నిర్మానుష ప్రాంతాలలో, విద్యాసంస్థలలో మార్కెట్, ప్రైవేట్ కంపెనీలలో మిగతా 2లో..

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ఐక్యం అవుదాం

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్లు మాట్లాడుతూ డ్రగ్స్ కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు.ప్రాణాలకు ప్రమాధకరంగా మారిన డ్రగ్స్ మాదక ద్రవ్యాలను వాడకండనీ ప్రముఖ వైద్యులు సైకాలజిస్ట్ యం.సతీష్ బాబు,సి.భారవి, ఫిజియోథెరపీస్ట్ కే.అనిల్ అన్నారు.డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఆయుధం అన్ని యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి ఆభినందనీయం అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు, ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా సదస్సు జిల్లా కార్యదర్శులు షేక్.బషీరుద్దీన్, తుడుం ప్రవీణ్. అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఘనంగా,విజయవంతంగా జరిగిన యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ యమ్.యల్.సి అలుగుగుబెల్లి.నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని అరికట్టేందు కు రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరియస్‌గా తీసుకోవడం అభినందనీయం అన్ని ప్రజలం తా ఐక్యంగా మాదక ద్రవ్యాలను తరిమికొట్టి డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మిద్దాం అన్ని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ప్రొవిబి షన్ ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ బి.కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ మాఫీయా ప్రధానంగా విద్యార్థులను, యువకులను టార్గెట్ చేస్తూ చాక్లెట్స్ లో పెట్టి వ్యాపారం చేస్తున్నారని,తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా డ్రగ్స్ కి బానిస అయితే మాకు సంప్రదించాలని కౌన్సిలింగ్ చేస్తామని వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. యస్.యఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ.నాగరాజు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థల్లో యంటి డ్రగ్ కమిటీలను వేయా లని,డ్రగ్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రాజకీయాలకు,సంఘాలకు వ్యక్తులకు పోరాడాలని,అందుకు విద్యాసంస్థలు అధికారులు,ప్రభుత్వం సహకరించాలని వారు తెలిపారు.ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా అధ్యక్షుడు శేషగిరి రావు,ట్రస్మా రాష్ట్ర,జిల్లా నాయకులు కరస్పాండెంట్స్ రామ్ చందర్ రావు, శేషిదర్ రెడ్డి,మతిన్,భాస్కర్,అశోక్ రెడ్డి, యోగి లు మాట్లాడుతూ డ్రగ్స్ నియం త్రణకు అవగాహనే ఆయుధం అన్ని ,యస్. యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ చేస్తున్న కృషి ఆభినందనీయం అన్ని ఇలాంటి కార్యక్రమా లకు ప్రైవేట్ విద్యాసంస్థలు నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు.యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు షేక్.బసీరుద్దీన్,తుడుం.ప్రవీణ్. లు మాట్లాడుతూ భవిష్యత్‌లో డ్రగ్స్, మధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహిఇస్తామని,జిల్లా సదస్సుకు సహకరిం చిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, యం.ప్రభాకర్, ఆయా సంఘాల జిల్లా నాయకులు చింతల.రమేష్, సంగీత,సత్య, సుజాత, శీలం.వీరబాబు,సత్తెనపల్లి.నరేష్, కొంగర.నవీన్,ముత్తరావు,ఉపేందర్ నాయక్, కూరపాటి.శ్రీను,సాయి,ప్రేమ్ కుమార్, వెంకటేష్, వరుణ్, తాటి.వెంకటేశ్వర్లు, మురళి,పాషా,వీరాంజనేయులు పాల్గొన్నారు.

# డాక్టర్‌పై సామూహిక అత్యాచారాన్ని హత్యను ఖండించండి

(మొదటిపేజీ తరువాయి..)

ఎక్కడ చూసినా మహిళలు అభద్రతాభావానికి గురవుతున్నారని ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో ఊహించలేని పరిస్థితుల్లో మహిళలు ఉన్నారని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చినా. అత్యాచార నిరోధక చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయకపోతే ఇలాంటి దుర్మార్గపు సంఘటన నిలుపుదల చేయడం సాధ్యం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు యువకులు మత్తు మందు పదార్థాలకు లోనై విచక్షణారహితంగా వ్యవహరిస్తూ అత్యాచార సంఘటనలకు పాల్పడుతున్న వైనం అనేక సందర్భాలలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు గంజాయి,డ్రగ్స్, కొకైన్ లాంటి మత్తుపదార్థాలను నిలుపుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అనేక నష్టాలను మహిళలు చవిచూడాల్సి వస్తుందని తక్షణమే తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్.జి.కార్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం, హత్య జరిగిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, అత్యాచారం చేసి దుర్మార్గంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్ట్ యాక్ట్ లాంటి చట్టాలను తక్షణమే అమలు చేసి మహిళా చట్టాలని ప్రతిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవంతిక శరణ్య స్వాతి నీలిమ చైతన్య అఖిల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి కె.శరత్ ని పోలీసు కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ న్యాయమూర్తి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

(మొదటిపేజీ తరువాయి..)

శనివారం రాత్రి హైదరాబాద్ దసపల్ల హోటల్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ నిశ్చితార్థ వేడుకలకు ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి అక్షింతలు వేసి కాబోయే వధూవరులకు హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు.అలాగే,మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్ కుమార్,పెద్ది సుదర్శన్ రెడ్డి,బాల్క సుమన్,బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి,మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల రజిత్ తదితర ప్రముఖులు కాబోయే వధూవరులను ఆశీర్వదించి,వెంకటవీరయ్య-మహాలక్ష్మీ,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పారు.

## మౌనభంగం

కెరటం న్యూస్ స్పెషల్




అన్నారు కదరా!
పొట్టి బట్టలేసుకుంటే.....
రాత్రిళ్లు బయట తిరుగుతుంటే...
ఆడోళ్లు ఆడోళ్లతో కాక, మొగోళ్లతో మాట్లాడుతుంటే..
మీ గుణ గణాలను లెక్కకట్టి
మీ శీల స్వభావాలకు వెలకట్టి
మిమ్మల్ని ఎం చేయకుండా ఎందుకు వదిలేయాలని
అన్నారు కదరా.
మరిప్పుడు...
వొంటి మీద నిండుగా... కరోనా రక్కసి తరిమినప్పుడు
ప్రాణభయంతో ప్రపంచప్రజ... "నీవేతప్ప" అని చేతులెత్తి
దండం పెట్టిన... తెల్లకోటే వేసుకుంది కదరా.
తనున్నదేమో... తన పని తాను చేసుకునే దేవాలయం
లాంటి స్థలి.!
హతవిధీ! అక్కడే కామపైశాచిక వికృత హింసాకేళి.!!
నిశీధి వీధులే
కాదు... విధివాటికలూ... మృత్యు వేదికలు.

ఎప్పుడో అన్నారు కదరా!
బేటీ పడావో... బేటి బచావో!
యత్ర నార్యంతు పూజ్యంతే... రమంతే తత్రదేవతా!
మరిప్పుడు...
ఎన్ని కష్టాలుపడో మెడికల్ పీజీ చదివిన చదువుల తల్లిని
ఎంతో మంది పేషెంట్స్‌ని నయం చేసిన
కల్పవల్లిని

ఎం చేశారురా! ఎం ఘోరం రా ఇది .బంగారు తల్లిని!
మాంసాన్ని వొలి చేసారు. ఎముకల్ని విరిచేసారు మానాన్ని
తొలిచేశారు.
పెన్ను కదలనంటుంది. వెన్ను జలదరిస్తుంది.
ఏ మృగక్షరాలతో ఈ ఆటవిక మృత్యు క్రీడకి ఎం పేరు
పెట్టాలి?
ఇదేనా "కలి" లక్షణమంటే !?ఇదేనా కల్కి ఆగమన
లక్ష్యమంటే!
ఏదీ ధవళాశ్వపు రెక్కలచప్పుడు?
ఏది శివధనస్సు ఘుంకార ప్రకంపన?
ఏదీ సుదర్శన చక్రభ్రమణ కరాళ రవళి?
ఇంకెన్నాళ్లే నిరీక్షణ? ఏదీ దుష్ట శిక్షణ. శిష్టరక్షణ.............
ఒకప్పుడు.....
దేశంలో మొదటి మహిళా వైద్యురాలు డా.కాదంబినీ అక్కడే
మొదటి వైద్య ముఖ్య మంత్రి డా.బీ సీ రాయ్ అక్కడే ం
శాంతి నికేతనమూ. విశ్వ కవీంద్రుడూ..అక్కడే?
ఇప్పుడు....
తెల్ల కోటు రక్తమోడుతుంది.
కన్ను కాపాడాల్సిన " జోదు" పగిలి కనుపాపనే
గుచ్చుతుంది.
ఇప్పుడు... నిర్భయలంతా భయంకపితలు..
దేశం దశదిశలూ దిక్కులేని "దిశలు"..
అప్పటి అర్థనారీశ్వరులు కాదు....
ఇప్పటి పూర్ణనారీశ్వరులై...
ప్రచండ శబ్దతాండవంలో మూడో కన్ను భగ్గుమనాలి.
సభ్య సమాజపు బదిరాంధ మౌన నిస్త్రాణ దగ్ధమవాలి
కలకత్తా కాళికల నాలుకలు..
మదమెక్కిన శిరములకు
పదునెక్కిన శరములవ్వాలి..

అమానవీయ కలకత్తా వైద్యురాలి
సంఘటనకు
వైద్యునిగా.
పీజీ చదువుతున్న కూతురు తండ్రిగా..
స్పందిస్తూ ఆక్రోశిస్తూ..
ఋషి- డా.. గిరీష్ రావ్

## ఫొటో జర్నలిస్టు జీఎన్ తౌంపు నేషనల్ అవార్డు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఫోటోఐ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్ -2024కు The Hindu సీనియర్ ఫొటో జర్నలిస్టు GN Rao నేషనల్ అవార్డు దక్కింది. ఈ కాంపిటేషన్కు దేశవ్యాప్తంగా 500 ఎంట్రీలు వచ్చాయి. సందర్భంగా భద్రాచలం అటవీ ప్రాంతంలో ఆదివాసీల జీవన శైలి పై తీసిన చిత్రానికి గాను ఈ అవార్డు దక్కింది. ఈనెల 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో అవార్డు ఇవ్వనున్నారు. గతంలోనూ జాతీయ, రాష్ట్ర, స్థాయిలోనూ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డులను ఇప్పటికే అనేకం అందుకున్నారు.

## కలకత్తా డాక్టర్ హత్య నిరసిస్తూ ఇల్లందులో నిరసన ప్రదర్శన






**ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి :** కలకత్తా మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఇల్లందు మార్కెట్ కమిటీ సిబ్బంది ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. వైద్యురాలి మృతిని ఖండిస్తూ తొలుత ఇల్లందులో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఈ. నరేష్ కుమార్ మాట్లాడు తూ... కలకత్తాలో డాక్టర్ పై జరిగిన హత్యకు కారకులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కే. విజయ, సీహెచ్ లక్ష్మీ, సీహెచ్ లక్ష్మయ్య, జి. రంజిత్, మునీర్, వై. మధు, సదా, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో రక్షాబంధన ఉత్సవాలు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకలు పాఠశాలలను విద్యార్థిని విద్యార్థులు తమ సోదరీ సోదరులకు పరస్పరం రక్షాబంధనలు ధరింపజేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రక్షాబంధనం సోదరి యొక్క ప్రేమకు సోదరు ని అనురాగానికి చిహ్నమని రక్షాబంధన పండుగ సనాతన భారతీయ సాంప్రదాయం లోని సాంప్రదాయమని ఆయన కొనియాడా రు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్నదమ్ములు అక్క చెల్లెలు ఎల్లప్పుడు ఒకరికొకరు తోడుగా ఉండాలని చిన్నచిన్న విషయాలకి గొడవలు పడకూడదని అన్నారు ముఖ్యంగా అక్క ఉన్న తమ్ముడు మాతృ ప్రేమను ద్విగుళంగా పొందగలుగుతా డని అది తన స్వానుకోమని అన్నారు. కార్య క్రమంలో రక్షాబంధన్లు ధరించిన విద్యార్థినీ విద్యార్థులను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పి.హెచ్.డి పట్టా సాధించిన కూలిబిడ్డ చాపలమడుగు పిచ్చయ్య

### అభినందించిన గ్రామస్తులు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి :** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన చాపలమడుగు సైదులు, అచ్చమ్మ,దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు చిన్నతనంలోనే మూడు సంవత్సరాల వయసులో తండ్రి చనిపోయాడు చిన్నవాడైన చాపలమడుగు పిచ్చయ్య చిన్నతనం నుంచి తన తండ్రి లేని లోటును దిగమింగుతూ పట్టుదలతో తల్లి ప్రోత్సాహం తో 1 వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తన స్వగ్రామం తిరుమలాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు 6 వ తరగతి నుంచి పదో తరగతి వరకు నాగుల వంచ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఇంటర్మీడియట్ నాగులవంచ జూనియర్ కళాశాలలో పూర్తిచేసుకుని సెలవు దినాలలో కూలి పనులు చేసుకుంటూ తనకు సంబంధి ంచిన పుస్తకాలను కొనుక్కుంటూ ఫీజులు కట్టుకుంటూ ఎంతో కష్టపడుతూ చదువుకు న్నాడు చదువుకునే టైంలో ఒక పక్కన చదువు మరో పక్కన ప్రజలను చైతన్యం చేసే సామాజిక గీతాలు పాడుతూ ఉండేవాడు ప్రజల కష్టాలపై పాటలు పాడేవాడు వీర తెలంగాణ సాయుధ పోరాట వీధి నాటికల్లో అనేక కార్యక్రమాల్లో తన ఆట పాటలతో ప్రజలను ఆకట్టుకున్నాడు ఇటు చదువు అటు కళా రంగం రాణించడం గొప్ప విషయం కళాశాల ఖమ్మం డిగ్రీ ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలనందు పూర్తిచేసి పాల్వంచ కే ఎల్ ఆర్ కళాశాలలో బీఈడీ పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేసి తన భార్య ప్రోత్సాహంతో తన కష్టం మీద పై చదువులు చదివించేందుకు తనెంతో కష్టపడింది పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీహెచ్.డి పట్టా పొందటానికి నా భార్య తోడ్పాటు నన్ను ఎంకరేజ్ చేస్తూ పీహెచ్డీ చదువుకోవడానికి ప్రోత్సహించి అన్ని రకాలుగా అండదండలుగా ఉన్నది కుటుంబ సభ్యులందరికీ రుణపడి ఉంటానని అన్నాడు అట్టడుగు దళిత కుటుంబంలో పుట్టి ఒక మారుమూల పల్లె గ్రామంలో పెరిగి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగినందుకు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు బంధుమిత్రులు స్నేహితులు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఈ నెల 21న పొంగులేటి ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులను రానున్న పోటీపరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశ్యంతో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్ ను ఈ నెల 21న బుధవారం ప్రారంభిస్తున్నట్లు.. పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉచిత కోచింగ్ క్యాంప్ కు సంబంధించిన గోడపత్రికను.. క్యాంపు కార్యాలయంలో రైట్ ఛాయిస్ చైర్మన్ మెండెం కిరణ్ తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం బైపాస్ రోడ్ లో ఉన్న రామ్ లీలా ఫంక్షన్



హాల్ లో ఆగస్ట్ 21న ఉదయం 9గంటలకు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కోచింగ్ క్యాంప్ ప్రారంభమౌతుందని ఆయన తెలియజేశారు. ఇంకా పేరు నమోదు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో తమ పేరు, ఫోన్ నెంబర్, గ్రామం, మండలం వివరాలను నమోదు చేసుకోవాలని దయాకర్ రెడ్డి కోరారు.

# గిరిజన హక్కులను కాలరాసే కుట్ర!

- **ఎం ధర్మనాయక్. ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్, ఎన్.సి.సి సభ్యులు**






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భోపాల్ గిరిజనుల హక్కులను కాలు రాసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుందని నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎం ఉమా నాయక్ అన్నారు. ఇప్పటికీ గిరిజన హక్కులను కాలరాసే కుట్ర చేస్తూ రిజర్వేషన్లను అమలు చేయకుండా గిరిజన తెగల్లో హిందూ, క్రిస్టియన్లు అనే భావన తీసుకొచ్చి వారిని వారి మీద దాడి చేసే కుట్ర జరుగుతున్నదని వారు అన్నారు. జనగణనలో హిందూ ముస్లిం కాలం తో పాటు ప్రత్యేకంగా గిరిజన కాలాన్ని పొందుపరచాలని వారు అన్నారు. గిరిజన సబ్ ప్లాన్ ను రద్దుచేసి స్పెషల్ బడ్జెట్ పేరుతో గిరిజనులు మోసం చేయ చూస్తున్నారని వారు అన్నారు. కేంద్రం నుంచి వచ్చే బడ్జెట్ను పూర్తిగా తగ్గిస్తూ గతంలో ఉన్నటువంటి నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనుల విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పుడు ఏకలవ్య గురుకుల పాఠశాలలో గతంలో రాష్ట్రాన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాన్ని ఈరోజు క్రిమిన నీరు గారు వస్తున్నారని వారు అన్నారు విద్యార్థులకి గతంలో 200 ఇస్తే ఈరోజు ప్రైవేట్ పేరుతో 700 వరకు ఖర్చు చేస్తున్నామని చెబుతూ నిధులను డైవర్ట్ చేస్తున్నారు గిరిజన హక్కుల కోసం ప్రజాస్వాన్నితంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని వారు పులుపునిచ్చారు భోపాల్ లో జరుగుతున్న ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచి నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు భూక్య వీరభద్రం, సురేంద్ర, అప్పలనరస పాల్గొన్నారు.

## వైద్యుల నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూధన్



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** హైదరాబాద్‌లోని నిజాంపేట్‌లో గల శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వద్ద యాజమాన్యం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం MLC తాతా మధుసూధన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇటీవల కోల్‌కత్తాలోని RG మెడికల్ కళాశాల మరియు హాస్పిటల్ నందు మహిళా డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన విషాద ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. బాధితురాలికి సత్వర న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ మరియు ఇతర నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పౌరులందరికీ భద్రత కల్పించాలని వారు కోరారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

- **రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**





**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :** శ్రావణ శుక్రవారం నాడు తన జన్మదినం సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని, వారికి జన్మంతా రుణపడి వుంటానని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తనకు ప్రముఖ వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనం చేయించారన్నారు. గాన కచేరితో ఆహ్లాదపరి చారన్నారు. చిన్నారులు జానపద నృత్యాలు చేశారన్నారు. పాల్వంచ కేవీపజీ కు చెందిన వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అభినందనలు తెలిపారన్నారు. గజమాలతో సన్మానించారని కొత్వాల తెలిపారు. నిత్యం ప్రజల మధ్య వుండే తనకు ప్రత్యక్షంగా, సామజిక మాధ్యమాల ద్వారా, ఫోన్లో శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు అని కొత్వాల అన్నారు.

## అర్హులైన రైతులకు అందని రుణమాఫీ

- **మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అర్హులైన అందరికీ రైతు రుణ మాఫీ జరగలేదని మాజీ జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంకెన రమేష్ మాట్లాడుతూ రెండు లక్షల లోపు అర్హత ఉన్న రైతులకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని వారు అన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ మాయ మాటలతో మభ్య పెట్టే విధంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలో రాస్తారోకోలు చేస్తామని వారు అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దీవి సాయికృష్ణమాచార్యులు**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**మధిర మండలం మాటూరు ఉన్నత పాఠశాలలో మాటూరు పూర్వ ఉపాధ్యాయిని హిందీ పండిట్ చాంద్ బేగం ఆధ్వర్యంలో పనికిరాని ప్లాస్టిక్ బాటిల్స్ ను వృధాగా పారవేయకుండా వాటిసహాయంతో ఫ్లవర్ బొకేలను, బోధనోపకరణ వస్తువులు తయారుచేయడం మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేర్పించడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దీవి సాయికృష్ణమాచార్యులు మాట్లాడుతూ మాటూరు ఉన్నత పాఠశాలలో పనిచేసిన చాంద్ బేగం పర్యావరణ పరిరక్షణ కోసం పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకొని, వాటిని పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చని తెలియజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## షేక్ సైదుల్‌ను పరామర్శించిన సాధు రమేష్‌రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సైదులు గారిని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన మన నాయకులు సాధు రమేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు.. ముత్తినేని నాగేశ్వరావు గారు, పోలూరి రమేష్,షేక్ వసీం అక్రమ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మి నగరం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏటిడీఓ, జి. అశోక్

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల(కె రేగుబల్లి1) బాలికల ఆశ్రమ పాఠశాల ను ఏటిడిఓ జి అశోక్ శనివారం సందర్శించారు. పాఠశాల తరగతి గదులను, రికార్డులను, భోజనశాలనుపరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడిన అయన ఇటీవల జరిగిన ఎఫ్ఏ 1 పరీక్షల మార్కులను అడిగితెలుసుకున్నారు. పాఠశాల ను వసతి గృహాన్ని సందర్శించిన అయన విద్యార్థినిలతో కలిసి భోజనం బుజించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపిన అయన పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా పాఠాలు చెప్పి సంసిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగాఆయనతోపాటు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సకినం సావిత్రి వార్డెన్ జానకి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధ అనాథమహిళకు కాంగ్రెస్ పార్టీ బంజారా నాయకుడి ఆర్థిక సహాయం...





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని శేరిపురం మర్రిగూడెంకు చెందిన వృద్ధురాలు దస్లి 90 సం: వయసు మీద పడి పక్షవాతం వచ్చి నడవలేని స్థితిలోకి వెళ్లింది ఉండి, ఈ మధ్యనే అనుకోకుండా కుమారుడు కూడా చనిపోవడం, ఎలాంటి ఆస్తి పాస్తులు లేకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్న వృద్ధురాలికి ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్య బాలు సరిత దంపతులు శనివారం రోజు 5016 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా జీవచ్ఛములా ఉంటూ, పక్షవాతంతో నడవలేని స్థితిలో చిన్న పూరి గుడిసెలో ఉంటున్న వృద్ధురాలు జాటోతు దస్లి కీ ప్రభుత్వం సేవా సంస్థలు, అనాధ శరణాలయం వారు ఆదుకోవాలని కోరారు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ వృద్ధురాలి అవస్థను చూసి చలించి ఆర్థిక సహాయం చేసిన భూక్య బాలు సరిత దంపతులను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో నరేష్ తావ్రియా వల్మ, రవి పూల్ సింగ్ రాంబాబు రమేష్ హరి సింగ్, చిన్ని అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఖమ్మంలో గర్జించిన డాక్టర్లు దద్దరిల్లిన ఖమ్మం నగరం






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కలకత్తాలో ఓ వైద్య విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి , ఆపై దారుణ హత్యకు నిరసనగా పెవిలియన్ గ్రౌండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ సహా భారీ ర్యాలీ నిర్వహించారు . ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ పి సేవలు నిలిపివేసి నిరసన చేపట్టారు . ఆసుపత్రిలోనే మహిళలకు రక్షణ లేకపోతే ఇంకెక్కడ రక్షణ ఉంటుందని అన్నారు . వెంటనే దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కంభంపటి నారాయణ రావు , జనరల్ సెక్రటరీ డాక్టర్ కాసుకుర్తి జగదీశ్ బాబు , ట్రెజరర్ డాక్టర్ గుబ్బల స్వప్న మరియు ఐఎంఏ మెంబర్స్ , జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ హత్యకు నిరసనగా స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ర్యాలీ


- **కొవ్వొత్తులతో డాక్టర్ మోమితకు ఘన నివాళి**
- **బ్యాడ్ టచ్, గుడ్ టచ్ లపై అవగాహన కల్పించాలి: చింతనిప్పు కృష్ణచైతన్య**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** పశ్చిమ బెంగాల్లో పీజీ మెడిసిన్ విద్యార్థి డాక్టర్ మోమితాను అత్యాచారం చేసి క్రూరంగా హత్య చేసిన సంఘటనకు నిరసనగా శనివారం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు నగరవీధులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని,డాక్టర్ల వృత్తి గౌరవం పెంచాలని, డాక్టర్లకు రక్షణ కల్పించాలని, జస్టిస్ ఫర్ మోమిత నినాదాలతో ఉన్న ప్లకార్డులు చేత పట్టుకొని పాఠశాల చిన్నారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ లపై అవగాహన పెంచాలని ప్రత్యేక ప్లకార్డ్స్ ప్రదర్శించారు. పాఠశాల మెయిన్ గేట్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ నగరంలోని పలు ప్రాంతాల ద్వారా నిర్వహించి తిరిగి పాఠశాలకు చేరుకుంది. తొలుత హత్యాకాండకు గురైన డాక్టర్





మోమిత చిత్రపటం వద్ద పాఠశాల చిన్నారులు కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో డాక్టర్ మోమితపై జరిగిన హత్యాకాండ హేయమైన చర్య అని పేర్కొన్నారు. డాక్టర్లకు సంపూర్ణ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బ్యాడ్ టచ్




గుడ్ టచ్ లపై అవగాహన ప్రతినిత్యం కల్పించాలని కోరారు. అమ్మాయిలు ,అబ్బాయిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్లపై ప్రత్యేకంగా వివరించాలని తెలియజేశారు. చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలను అన్ని సామాజిక అంశాలపై అవగాహన పెంచేలా , నైతిక విలువలు పెంపొందేలా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటిలాగా భావించే హాస్పిటల్లోనే లేడీ డాక్టర్పై అత్యాచారం: డాక్టర్ మనోరమ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:**ఇంటిలాగా భావించే హాస్పిటల్లోనే లేడీ డాక్టర్పై అత్యా చారం జగడం చాలా బాధాకరంగా ఉందని డాక్టర్ మనోరమ అన్నారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ మనోరమ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్లో జూనియర్ డాక్టరపై అత్యాచార ఘటన దేశంలో తీవ్ర దుమారంగా మారిం దని కోల్కతాలోని ఆర్జీకర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ తన డ్యూటీలో భాగంలో నైట్ షిఫ్ట్లో ఉండగా ఆమెను కొంత మంది బలవంతంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశారు. దిశా కేసు, నిర్భయ కేసు నిందితులను వారం రోజుల్లో పట్టుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్పై అత్యాయ త్నం జరిగి వారం రోజులవుతున్న ఇప్పటికీ సిబిఐకి కేసును అప్పగించడం డాక్టర్కు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని డాక్టర్ మనోరమ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగా నరసింహారెడ్డి, పల్ల పోతు ప్రసాదరా వు, వేముల నవీన్, వట్టే సైదులు, జింకల కోటేశ్వరరావు, చల్లా సత్యనారాయణ, దుబా సి శాంత కుమార్, కొత్తూరు రమేష్, కొత్తూ రు నరసింహారావు, తడికముల జానకి రామ్, బొక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.



